ప్రజాశక్తి
మంగళవారం 2 జనవరి 2024 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా





(వార్తలు లోపలి పేజీల్లో)

మున్సిపల్ కార్మికుల సమ్మె ఉధృతం



విఎంసి కార్యాలయం వద్ద ధర్నాకు భారీగా హాజరైన మున్సిపల్ కార్మికులు, చిత్రంలో నేతలు బాబూరావు, కాశీనాథ్ తదితరులు

గుండెపోటుతో మున్సిపల్ కార్మికుడు మృతి

సమ్మెలో పాల్గొని ఇంటికి వెళ్లిన తర్వాత ఘటన

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఆదివారం సమ్మెలో పాల్గొని ఇంటికి వెళ్లిన ఓ మున్సిపల్ కార్మికుడు గుండెపోటుతో మరణించాడు. ఈ సంఘటన విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లోని వాంబేకాలనీలో జరిగింది. అందిన వివరాల ప్రకారం.... వాంబేకాలనీకి చెందిన మున్సిపల్ కార్మికుడు పిల్లి నరసింహారావు (55) గత 24 సంవత్సరాలుగా వాటర్ వర్క్స్‌లో పనిచేస్తున్నాడు. ప్రస్తుతం (మిగతా 6లో)





నరసింహారావు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సిహెచ్.బాబూరావు, కె.దుర్గారావు; పక్కన నరసింహారావు (పాత చిత్రం)



ఆదివారం జరిగిన సమ్మెలో పాల్గొన్నల నరసింహారావు (సర్కిల్‌లో ఉన్న వ్యక్తి)

ముందుకుసాగని ముడ మాస్టర్ ప్లాన్ !

MACHILIPATNAM URBAN DEVELOPMENT AUTHORITY
LIVE SMART. LIVE SAFE. LIVE GREEN

- 426 అభ్యంతరాలు, సవరణలకు సూచనలు
- తుది నోటిఫికేషన్ విడుదలపై వెలువడని మార్గదర్శకాలు
- ఎన్నికల నేపథ్యంలో వెనుకడుగు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

మచిలీపట్నం నగరపాలక సంస్థ, రూరల్ ప్రాంతాల సమగ్రాభివద్ధికి మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడ) రూపొందించిన డ్రాఫ్ట మాస్టర్ ప్లాన్ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా నిలిచిపోయింది. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వెలువడకపోవడంతో అభ్యంతరాలు, సూచనల ప్రక్రియ పూర్తయి నిలిచిపోయింది. డ్రాఫ్ట నోటిఫికేషన్ వివాదాస్పదంగా మారిన నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల ముందు తుది నోటిఫికేషన్ ఇవ్వడం సమస్యగా మారుతుందనే ఉద్దేశంతో అధికారపార్టీ ప్రజాప్రతినిధులు ఈ ప్రణాళికను ముందుకెళ్లకుండా నిలిపివేశారనే చర్చసాగుతోంది. మచిలీపట్నం అర్బన్, రూరల్ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఢిల్లీకి చెందిన రాయల్ అసోసియేట్స్ కన్‌సల్టెన్సీ సంస్థ మాస్టర్ ప్లాన్ రూపొందించింది. 2051 వరకు ఈ ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్లాన్ రూపొందించినట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. 400 చదరపు కిలోమీటర్ల పరిధిలో మొత్తం 15 జోన్లుగా డ్రాఫ్ట మాస్టర్ ప్లాన్‌ను వర్గీకరించారు. డ్రాఫ్ట మాస్టర్‌ప్లాన్‌పై 2023 మే వరకు అభ్యంతరాలను ముడ స్వీకరించింది. 426 మంది అభ్యంతరాలు, పలు సూచనలను చేశారు. ఈ అభ్యంతరాలపై ముడ వారు ప్రభుత్వానికి నివేదిక అందించారు. ఆరు నెలలుగా ప్రభుత్వం మాస్టర్‌ప్లాన్ సవరణలు, తుది నోటిఫికేషన్ విడుదలపై ఎటువంటి మార్గదర్శకాలు విడుదల చేయలేదు.

రూ.40 లక్షలకుపైగా వ్యయం

ఢిల్లీకి చెందిన రాయల్ అసోసియేట్స్ కన్‌సల్టెన్సీ సంస్థకు ఈ ప్రణాళిక రూపకల్పన ప్రాజెక్టును కాంట్రాక్టుకు ఇచ్చారు. దీనిపై ముడ రూ.40 లక్షలకుపైగా ఖర్చు చేసింది. మాస్టర్ ప్లాన్‌లో బందరు, రూరల్ ప్రాంతాలను హౌసింగ్, కమర్షియల్, ఇండస్ట్రియల్, అగ్రికల్చర్, ఆక్వా జోన్లుగా విభజించారు. రహదారుల పక్కన 50 అడుగుల వరకు కమర్షియల్ జోన్‌గా మాస్టర్ ప్లాన్‌లో చూపారు. ఈ జోన్‌లో నివాస గహాలుంటే, వాటిపై అధిక మొత్తంలో ఆస్తి పన్ను చెల్లించాల్సి వస్తుందనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది. పారిశ్రామిక జోన్, వ్యవసాయ జోన్, ఆక్వా జోన్లలో ఎవరైనా ఇళ్ల నిర్మాణం చేపట్టాలంటే అనుమతులు రావడం కష్టంగా మారుతుంది. రెసిడెన్షియల్ జోన్ ప్రాంతాల్లోనే చేపట్టాల్సి ఉంటుంది. దీనికి తోడు ప్రయివేటు సొసైటీల ఆస్తులను పబ్లిక్, సెమీ పబ్లిక్ ఆస్తులుగా చూపుతూ రెడ్ జోన్‌లో చేర్చారు. ఇవన్నీ వివాదాస్పదంగా మారాయి. ఈ క్రమంలోనే సవరణలు చేసి తుది నోటిఫికేషన్ విడుదల చేయడం సార్వత్రిక ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని ఈ ప్రణాళికను పక్కన పెట్టినట్లు చర్చ జరుగుతోంది.



గంగిరెద్దుకు అంగన్వాడీల వినతి

21వ రోజుకు సమ్మె (వార్తలు లోపలి పేజీల్లో)






సిఎంకు శుభాకాంక్షలు

సిఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, మంత్రి జోగి రమేష్

భూముల రీసర్వే వేగవంతం



- 16 మండలాల్లోని 100 గ్రామాల్లో కొలతలు
- అక్టోబర్లో మూడో దశ పనులు ప్రారంభం
- 64 గ్రామాల్లో సర్వే పూర్తి

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లాలో మూడో దశ భూముల రీసర్వే ప్రక్రియ ఊపందుకుంది. ఇప్పటికే మొదటి రెండు దశలను పూర్తి చేసిన అధికారులు మూడో దశ రీసర్వే పనుల్లో వేగం పెంచారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 64 గ్రామాల్లో భూముల రీసర్వే పూర్తి చేశారు. భూముల సర్వే పూర్తి అయిన వాటిల్లో సుమారు 42 గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ కూడా మొదలు పెట్టారు. ఇప్పటి వరకు 3 గ్రామాల్లో సరిహద్దు రాళ్లను పాతడం పూర్తి కాగా మరో 39 గ్రామాల్లో వివిధ దశల్లో ఉంది. నందిగామ మండలంలో రెండు గ్రామాలు, చందర్లపాడు మండలంలో మరో గ్రామంలోని భూములకు సరిహద్దులను నిర్ధారిస్తూ స్టోన్ ప్లాంటేషన్ పూర్తి చేశారు. జిల్లాలో అక్టోబరు మాసంలో మూడో దశ రీసర్వేను చేపట్టారు. జిల్లాలోని 16 మండలాల పరిధిలో 100 గ్రామాల్లో మూడో దశ కింద భూముల రీసర్వేను చేపట్టాలని నిర్ణయించారు. అత్యధికంగా నందిగామ మండలంలో 16, వీరుల్లపాడు మండలం లిమిట్స్‌లో 15 గ్రామాలు, గంపలగూడెం మండలంలో 4 గ్రామాలు, తిరువూరు మండలం పరిధిలో 4, ఏకొండూరులో 3, రెడ్డిగూగెంలో 3, విస్సన్నపేటలో 1, జగ్గయ్యపేటలో 8, కంచికర్లలో 2, వత్సవాయిలో9, పెనుగంజిప్రోలులో 5, చందర్లపాడులో 3, మైలవరంలో 7, జికొండూరులో 6, ఇబ్రహీంపట్నం మండలం కింద 8, విజయవాడ రూరల్ మండలం పరిధిలో 8 గ్రామాల చొప్పున భూముల రీసర్వే చేపట్టాలని నిర్ణయించారు. అయితే ఇప్పటి వరకు గంపలగూడెంలో 2, తిరువూరులో 2, ఏకొండూరులో 2, రెడ్డిగూడెంలో 1, జగ్గయ్యపేటలో 2, కంచికచర్లలో 2, నందిగామలో 10, వీరుల్లపాడులో 12, వత్సవాయిలో 8, పెనుగంజిప్రోలులో 2, చందర్లపాడులో 3, మైలవరంలో 3, జికొండూరులో 4, ఇబ్రహీంపటంలో 4, విజయవాడ రూరల్ మండల పరిధిలో 7 గ్రామాలలో భూముల రీసర్వే పూర్తి చేశారు. అయితే రీసర్వే పూర్తి అయిన భూముల వివరాలను వెబ్‌సైట్ లాగిన్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు 27 గ్రామాలకు చెందిన భూముల వివరాలను అప్‌లోడ్ చేశారు. వీటిల్లో విఆర్వో లాగిన్‌లో 1, తాహశీల్దారు లాగిన్‌లో 17, ఆర్‌డివో లాగిన్‌లో 7, జాయింట్ కలెక్టర్ లాగిన్‌లో 3 గ్రామాల భూముల వివరాలను పొందుపరచారు. మరో వైపు మూడో దశ భూముల రీసర్వే ప్రక్రియను 2023 డిసెంబరు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని తొలుత నిర్ణయించినా తర్వాత 2024 జనవరి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని గడువు పొడిగించింది. ఆలోగా రీసర్వే ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కంచికచర్ల : సర్పంచ్‌ల సంఘాల ఆధ్వర్యంలో 3న గుంటూరు జిల్లా తాడేపల్లిలో జరగనున్న పంచాయతీరాజ్ రాష్ట్ర సదస్సులో సర్పంచులు, ఎంపిటిసిలు రాజకీయాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని నందిగామ నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు, పేరకలపాడు సర్పంచ్ మన్నె సాత్విక సోమవారం పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని సికె కన్వెన్షన్ హాల్లో మధ్యాహ్నం ఒంటిగంటకు నిర్వహిస్తున్న ఈ సదస్సుకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి సర్పంచులు ఎంపిటిసిలను ఉత్సవ విగ్రహాలుగా ప్రభుత్వం మార్చేసిందని సాత్విక ఆందోళన వ్యక్తం చేశారు.

చర్చిల్లో వేడుకలు

ప్రజాశక్తి - వత్సవాయి : పలు చర్చిల్లో సోమవారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. మండలంలోని గ్రామాల్లో క్రైస్తవులు 12 గంటలకే చర్చిలకు వెళ్లి ప్రార్థనల్లో నిమగ్నమయ్యారు. కన్నెవీడు, సింగవరం గ్రామంలో చర్చిలు కళకళలాడాయి. ఈ కార్యక్రమంలో సింగవరం హెబ్రోన్ చర్చి పాస్టర్ సాల్మన్ రాజు, గ్రామ సర్పంచ్ పొన్న పూల ప్రశాంతి, వైఎస్ఆర్సిపి నాయకులు పొన్నపూల సురేష్, శివ, పాస్టర్లు కరిసే ఆనందరావు, ఎస్ ప్రశాంతి ఎస్తేరు రాణి. కరిసే ఆదాం తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** 2024 నూతన సంవత్సర పర్వదిన సందర్భంగా పట్టణంలోని పలు క్రైస్తవ దేవాలయాల్లో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు బాప్టిస్ట్ చర్చి, లేమెన్స్, సిఎస్ఐ, చర్చ్ ఆఫ్ క్రైస్ట్, క్రౌన్ బాప్టిస్ట్, హౌజ్ ఆఫ్ ప్రేయర్, కల్వరి చర్చిల్లో ఆదివారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. సంఘ కాపరులు, పాస్టర్‌లు నూతన సంవత్సర సందేశం ఇచ్చారు. తిరువూరు ఆర్‌సిఎం చర్చిలో కూడా నూతన సంవత్సర, మరియతల్లి దివ్య మాతృత్వ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వాఖ్య పఠనం, వాక్యోపదేశం, దివ్యబలి పూజ, దివ్య సత్ప్రసాద స్వీకరణ కార్యక్రమాలు విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ జే విజయ కుమార్ నిర్వహించారు. చర్చి గాయక బృందం ప్రత్యేక గీతాలు ఆలపించారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు న్యూ ఇయర్ కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలుపుకున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

ఆటల పోటీల కరపత్రాలు ఆవిష్కరణ

జగ్గయ్యపేట : ఎస్ఎఫ్ఐ, సిఐటియు, ఐద్వా, డివైఎఫ్ఐ, ప్రజానాట్యమండలి వంటి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 'సంక్రాంతి ఆటలు యువజన మైత్రికి బాటలు' అనే నినాదంతో మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా 5వ తేదీ నుండి గ్రామస్థాయిలో నిర్వహించే ఆటలు పోటీల కరపత్రాలను ఆదివారం రాత్రి ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా గత 39 సంవత్సరాల నుండి గ్రామ యువత కోడిపందాలు, పేకాట, జూదం వంటి వాటి వైపు వెళ్లకుండా కబాడీ, క్రికెట్, షటిల్, మ్యూజికల్ చైర్స్, వ్యాసరచన, స్లో సైకిల్, మోకులాగుట, ముగ్గులు వంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇటువంటి క్రీడలు నిర్వహించడం అభినందనదాయకం అన్నారు. ఈ ఆటల పోటీలు ఈనెల 5వ తేదీ క్రికెట్ పోటీలతో ప్రారంభమై ఈ నెల 15వ తేదీ సంక్రాంతి పండుగ రోజు ముగ్గుల పోటీలతో ముగుస్తాయి అన్నారు. ఈ ఆటల్లో గెలుపొందిన విజేతలకు ఈ నెల 15 సంక్రాంతి పండుగ సందర్భంగా బహుమతులు ప్రధానం చేయటం జరుగుతుందన్నారు. ఈ ఆటల పోటీల్లో ప్రశాంతమైన వాతావరణంలో క్రీడాకారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు షేక్ గౌస్‌మియా, షేక్ బడేమియా, ఎస్.రామనాథం, కోటా రవికుమార్, కోటా కష్ణ, డి.నరేంద్ర, కాకనబోయిన లింగారావు, దంతాల వెంకటేశ్వర్లు, బాలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

21వ రోజూ అంగన్వాడీల సమ్మె

శిబిరంలోనే నూతన సంవత్సర వేడుకలు - ముగ్గులు వేసి నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : అంగన్‌వాడీలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాదించలేదని, తక్షణమే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ప్రభుత్వం చర్చలు జరపాలని సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎంపి పి.మధు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె సోమవారం నాటికి 21వ రోజుకు చేరింది. సిఐటియు, సిపిఎం, ఎస్‌డబ్ల్యుఎఫ్, షాప్ ఎంప్లాయిస్ యూనియన్ తదితర సంఘాల నేతలు సమ్మెకు సంఘీభావం తెలిపి పాల్గొన్నారు. దీనికి సంపూర్ణ మద్దతు తెలిపి మధు మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని విమర్శించారు. గ్రామీణ, పట్టణ, నగర స్థాయిల్లో పిల్లలు, గర్భిణులు, బాలింతలకు ఎంతోకొంత పౌష్టికాహారం అందిస్తూ అమ్మలులాగా ఆలానాపాలనా చూసే అంగన్‌వాడీలపట్ల ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం తగదన్నారు. డబ్బులు లేవనే కుంటి సాకుతో అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలు పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకు రావడంలేదన్నారు. కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు దోచుకుని దాచుకునే దానిలో అంగన్‌వాడీల వేతనాలు పెంచితే ప్రభుత్వానికి ఎమంత భారమైన పనికాదని పేర్కొన్నారు. 21 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు మూతపడితే ప్రభుత్వానికి బాధ్యతలేదన్నట్లుగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. సిఎం జగన్, సంబంధిత మంత్రి, ఇతర మంత్రులు అవగాహనా రాహిత్యంతోమాట్లాడుతూ ఆత్యంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు, మునిసిపల్, సర్వశిక్ష అభియాన్, భవన నిర్మాణకార్మికులు, ఆశా వర్కర్లు ఇలా లక్షలాదిమంది రోడ్డు మీదకు వచ్చి ఆందోళనలు చేస్తుంటే వారి సమస్యలను పరిష్కరించకపోతే ఈ ప్రభుత్వానికి రానున్న కాలంలో ఉద్యోగ కార్మికులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ జిలానిభాషా, అయ్యప్పరెడ్డిలు మాట్లాడుతూ అంగన్‌వాడీలు చేస్తున్న న్యాయమైన సమ్మెకు ఎస్‌డబ్ల్యుఎఫ్ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. వెంటనే అంగన్‌వాడీ యూనియన్ నేతలతో చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆయా రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులు సమస్యలు పరిష్కరిం చాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదని, అంగన్‌వాడీలు చేస్తున్న న్యాయమైన పోరాటామే నిరూపిస్తుందన్నారు. షాప్ ఎంప్లాయిస్ యూనియన్ నగర అధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు(కొండా), సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.గజలక్ష్మీ, ఎల్లా రాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. నూతన సంవత్సరపు ముగ్గులు వేసి అంగన్‌వాడీలు తమదైన శైలిలో నిరసనలు తెలిపారు. **మైలవరం :** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె సోమవారం 21వ రోజు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ శారద, ఆర్.వి.వి.పుష్ప కుమారులు మాట్లాడుతూ అందరూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటుంటే అంగన్వాడీలు తమ డిమాండ్ల కోసం సమ్మె కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల్లోని అంగన్వాడీలు, అంగన్వాడీ హెల్పర్లు లలిత కుమారి, ఉష, బుల్లెమ్మ, రబ్బాని, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ పట్టణం ఆర్డీవో కార్యాలయం ఎదురుగా అంగన్వాడీలు రాష్ట్ర ప్రభుత్వం వారికి సమస్యలను పరిష్కరించాలంటూ చేస్తున్న దీక్షకు పట్టణ తెదేపా కౌన్సిలర్లు టిడిపి నాయకులతో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ 21 రోజులుగా అంగన్వాడీ మహిళలు వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. సిఐటియు నందిగామ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్, కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చనుమ్మోలు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు సయ్యద్ ఖాసిం, టిడిపి నాయకులు ఏచూరి రాము, శాకమూరు స్వర్ణలత, ప్రవీణ, అంగనవాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సుజాత, వెంకట్రావమ్మ తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం 21వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు బి.రాము మాట్లాడారు. పెనుగంచిప్రోలు మండల టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు మధుకుమారి, అంజమ్మ, విశాలాక్షి, సువర్చల, రత్నకుమారి, లక్ష్మీ,మేరి, లీల జానమ్మ, తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** నూతన సంవత్సరం రోజు కూడా అంగన్వాడీ వర్కర్లు ఆయాలు సిఐటియు అధ్వర్యంలో 21వ సోమవారం కూడా సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరం వద్ద కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్.నాగేశ్వరరెడ్డి దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బలగాని వెంకటేశ్వరావు, నాయకులు ఆకుల రవి, పంతంగి శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు పి.పద్మా, నాగమణి, శ్రీలక్ష్మి, నిర్మల, లక్ష్మి, కస్తూరి, ఉష, రాణి. తదితరులు పాల్గొన్నారు.



విజయవాడలో



మైలవరంలో



నందిగామ



జగ్గయ్యపేట



తిరువూరు



ఇబ్రహీంపట్నంలో



పోరాడి గెలిచేది కార్మికులే

సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు, యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడలో : న్యాయమైన సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారానికి ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర అధ్యక్షులు ఎస్.జ్యోతిబాస్ అధ్యక్షత వహించిన సమ్మెలో సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు మాట్లాడారు. మున్సిపల్ కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని, కచ్చితంగా పోరాడి నూతన సంవత్సరంలో మున్సిపల్ కార్మికులే విజయం సాధిస్తారని అన్నారు. కార్మికులను రెచ్చగొట్టేలా నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేటర్లే కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి పోటీ కార్మికులను ట్రాక్టర్లను రంగంలోకి దింపి ప్రధాన రహదారుల్లో అక్కడక్కడ చెత్త కుప్పలు తరలించడాన్ని ఇప్పటికైనా మానుకోవాలని హితవు పలికారు. యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ కార్మికులను సిఐటియు అండగా నిలుస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో లక్షలాదిమంది ఉద్యోగ కార్మికులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పశ్చిమ సిటీ ప్రధాన కార్యదర్శి, సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు, యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి ప్రవీణ్, నాయకులు టి తిరుపతమ్మ, గార్లపాటి లక్ష్మీ, టి నాగరాజు, మార్తమ్మ, ఎం దుర్గారావు, బత్తుల బ్రహ్మయ్య, టి.చిన్న తదితరులు పాల్గొన్నారు.



విజయవాడలో మాట్లాడుతున్న బాబూరావు

ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో సిఐటియు నాయకులు మహేష్ నాయకత్వంలో 7వ రోజు జరుగుతున్న పారిశుధ్య కార్మికుల దీక్ష శిబిరంలో ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు, కృష్ణాజిల్లా ఇన్‌ఛార్జ్ కోట దానియల్ మాదిగ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పారిశుధ్య కార్మికుల న్యాయమైన పోరాటానికి మందకష్ణ మాదిగ మద్దతు పలికి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల నాయకులు మొండితోక విజయ్ మాదిగ, మండల కో కన్వీనర్ గద్దపాటి ప్రసాద్ మాదిగ పాల్గొన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు మద్దతిచ్చి మాట్లాడారు. నూతన సంవత్సర సందర్భంగా కార్మికులకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.



మొక్కలు నాటుతున్న మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం

ప్రజాశక్తి-ఉయ్యూరు : పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యతకు మొక్కలు నాటి సంరక్షిండం బాధ్యత గా గుర్తెరగాలని మానవత స్వచ్ఛంద సంస్థ ఉయ్యూరు శాఖ చైర్మన్ కొలసాని రవి కుమార్ అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని ఉయ్యూరులో సోమవారం సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్స రం సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తూ ప్రతిసంవత్సరం సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని, మానవాళికి ఆక్సి జన్ అందించేందుకు చెట్లు పెంచాలన్నారు. సంస్థ ఉయ్యూరు పట్టణ అధ్యక్షుడు సీహె చ్ రవి సుధాకర్, ఎం అనిల్ కుమార్, నాగకుమార్, రవికిషోర్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.



రైతు,కౌలురైతు సంఘాల కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : రైతు సంఘం, కౌలురైతు సంఘాల ఆధ్వర్యంలో ముద్రించిన 2024 క్యాలెండర్ ను కలెక్టర్ పి రాజాబాబు సోమవారం ఆయన ఛాంబర్ లో ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పి రంగారావు,జి నాగేశ్వరరావు,కే శివానాగేంద్రం,టి వి లక్మణస్వామి,సిహెచ్ శ్రీహరి ,బివి శ్రీనివాస్, వాకా రామచంద్రరావు, మరీదు సురేష్ బాబు, వి మరియ దాసు , బెజవాడ నాగేశ్వరరావు, వై జోజి తదితరులు ఉన్నారు.

సమగ్రాభివృద్ధికి సమన్వయంతో పనిచేద్దాం : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమన్వ యంతో పనిచేసే జిల్లా సమగ్ర అభివద్ధికి కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. నూతన సంవత్సర సందర్భంగా కలెక్టర్ బంగ్లాలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి జిల్లా అధికారులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ కష్ణాజిల్లా రాబోయే రోజుల్లో కష్ణా జిల్లా ఎంతో అభివద్ధి చెందనుందని, ఇప్పటికే పోర్ట్ నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయని, దీనికి అనుబం ధంగా పరిశ్రమల ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే వైద్య కళాశాల కూడా పూర్తి అయ్యిందని గుర్తు చేశారు. కాబట్టి జిల్లా అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లా సమగ్రాభివద్ధి లో భాగస్వాములు అవ్వాలని పిలుపు నిచ్చారు. అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ,సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ పెద్ది రోజా, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు ఆర్డిఓ లు ఎం వాణి, పద్మావతి, డి రాజు జిల్లా కలెక్టర్ పి రాజాబాబును వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు కూడా జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.




కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ పి.రాజాబాబు

గన్నవరం వాకర్స్ అసోసియేషన్‌కు బహుమతులు

ప్రజాశక్తి-గన్నవరం : అనేక సేవా కార్యక్రమాలకు గాను గన్నవరం వాకర్స్ అసోసియేషన్ కు జిల్లా స్థాయి అవార్డులు లభించాయని ఆ సంస్థ అధ్యక్షులు మడుపల్లి బాలకష్ణ మూర్తి తెలిపారు. సోమవారం గన్నవరం బాలుర క్రీడా మైదానంలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా బాలకష్ణమూర్తి మాట్లాడుతూ... తాము నిర్వహించిన వైద్య, ఆరోగ్య కాంపులకు వాకర్స్ ఇంటర్నేషనల్ ఈ అవార్డులు ప్రకటించి, వాటిని బహూకరించిందని తెలిపారు. జిల్లా స్థాయిలో, బెస్ట్ బ్లడ్ క్యాంప్, బెస్ట్ ప్రాజెక్ట్స్, బెస్ట్ కాలెండర్ ఈవెంట్స్, బెస్ట్ పూర్ ఫీడింగ్ టు చిల్డరన్స్, బెస్ట్ వాకింగ్ ట్రాక్ కు సంబంధించి అవార్డులు వచ్చాయని తెలిపారు. అలాగే ఉత్తమ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి అవార్డులు, క్యాబినెట్ ట్రెజరర్, క్యాబినెట్ అడ్వయిజర్, క్యాబినెట్ సెక్రెటరీ, బెస్ట్ క్లబ్, బెస్ట్ డిప్యూటీ గవెర్నర్ అవార్డులు గెలుచకున్నామని, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, గన్నవరం ప్రజల అండదండలతోనే తాము ఈ అవార్డులు సాధించగలిగామని చెప్పారు. ఇంటర్ నేషనల్ వారు నిర్వహించిన నడక పోటీల్లో మారు బోయిన శ్రీనివాసరావు, గంపా సాంబశివరావు జిల్లా స్థాయి ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారని తెలిపారు. ఈ. కార్యక్రమంలో వైసిపీ నాయకులు నిడ మర్తి నాగేశ్వరరావు, ఎయిర్ పోర్ట్ మాజీ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు, వి.కే.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్. డి.శ్రీనివాసరావు, వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వీసం ప్రసాదరావు, మాజీ ప్రధానోపాధ్యాయులు వీసం నరసింహారావు, కార్యవర్గ సభ్యులు పువ్వుల ఆదినారాయణ (బాబ్జీ), దొనవల్లి నాగేశ్వరరావు, సగ్గుర్తి శ్రీనివాసరావు, మిరపా నాగేశ్వరరావు, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు



బహుమతులలతో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు



గుడ్లవల్లేరులో...



అవనిగడ్డలో...



గుడివాడలో వెనిగండ్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

పలుచోట్ల ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : నూతన సంవత్సర వేడుకలను ఆదివారం అర్ధరాత్రి నుండి మండలంలోని పలు క్రిస్టియన్ దేవాలయాల్లో, ఆయా గ్రామాల్లోని ప్రజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం ప్రభుత్వ కార్యాలయం వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులు కేక్ ని కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొడాలి సురేష్, ఎంపీడీవో దారపు శ్రీనివాస్, తాసిల్దార్ అబ్దుల్ రహమాన్ మస్తానా, ఎస్సై జి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఏజెల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.అలాగే స్థానిక పాల శీతలీకరణ కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు వల్లభనేని భాస్కర కుటుంబ వెంకట సుబ్బారావు పాల్గొని కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి పాల శీతలీకరణ కేంద్ర సిబ్బందికి , పాడి రైతులకుశు భాకాంక్షలు తెలిపారు. పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ, యూనియన్ ఫీడ్ కమిటీ సభ్యులు మోతుకూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ** : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పాల్గొని భారీ కేక్ కట్ చేసి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులకు మిఠాయిలు పంచి శు భాకాంక్షలు తెలిపారు. కాగా ఆరు మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు డిఎస్పి మురళీధర్ పోలీస్ సిబ్బంది అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు రమేష్ బాబును కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్కు ఆయన స్వగహం వద్ద పలువురు టిడిపి నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన నూతన సంవత్సర వేడుకలలో ఎంపీపీ తుంగల సుమతి దేవి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో భారీ కేకును కట్ చేసి పార్టీ కార్యకర్తలకు అభిమానులకు పంపిణీ చేయడంతో పాటు ఆత్మీయ అల్పాహారం ఏర్పాటు చేశారు. జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్, టిడిపి నాయకులు యా సం చిట్టిబాబు, ఎలవర్తి చిన్న నాయకులు మతి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ప్రజలందరూ సంతోషంగా ఉండాలి : వెనిగండ్ల రాము

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక బైపాస్ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి వెనిగండ్ల రాము కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు , కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సంతోషంగా ఉండా లన్నారు. పట్టణ, రూరల్ మండలాల అధ్యక్షులు రాంబాబు, మురళి, మాజీ కౌన్సిలర్లు వసంతవాడ పెద దుర్గారావు, పొట్లూరి వెంకట కృష్ణారావు పాల్గొన్నారు.

ఆటో బోల్తా : వ్యక్తి మృతి



ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం తెంపల్లి సమీపంలోని బల్లిపర్రు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. వేగంగా వస్తున్న ఆటో అదుపుతప్పి పల్టీలు కొట్టింది. బల్లిపర్రు గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులకు గాయాలు కాగా గ్రామానికి చెందిన తొమ్మండ్రు జోసఫ్ అనే వ్యక్తి తలకు తీవ్రమైన గాయం కావడంతో పిన్నమనేని సిద్దార్థ మెడికల్ కాలేజీ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటూ మృతి చెందాడు..సంఘటన స్థలానికి ఆత్కూరు పోలీసులు వెళ్లి కేసు నమోదు చేశారు.



దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-మోపిదేవి : పెదప్రోలు గ్రామంలో నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకొని దాడికి పాల్పడిన గ్రామ వాలంటీర్ కొక్కిలిగడ్డ సుధాకర్, కొల్లూరు గోపి, అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం సాయంత్రం పోలీస్ స్టేషన్కు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కొత్త సంవత్సరం వేడుకల్లో గ్రామ వాలంటీర్ కొక్కిలిగడ్డ గోపి, కె సుధాకర్ తో పాటు మరి కొందరు చేసిన దాడిలో మహిళకు గాయాలైనా సంఘటన మోపిదేవి మండలం పెదప్రోలు గ్రామంలో 31డిసెంబరు రాత్రి చోటుచేసుకుంది. ఈ సందర్భంగా బాధిత మహిళ ముక్కు శ్రావణి మాట్లాడుతూ తమ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నూతన సంవత్సర వేడుకలకు కేక్ కట్ చేసుకుంటున్న చోటుకు వచ్చి కారణం లేకుండా తన భర్తను కొడుతున్నాడని, తను అడ్డుపడితే తనపై కూడా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మండలి వెంకట రామ్ సోమవారం పరామర్శించి బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామన్నారు.

సర్పంచ్‌ల సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఉయ్యూరు : గ్రామ పంచాయతీలు, సర్పంచ్లకు రాజ్యాంగం కల్పించిన హక్కులు. నిధులు, విధులు హరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను ఉత్సవ విగ్రల్లా తయారుచేస్తున్న సందర్భంలో ఐక్యంగా ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైందని సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తిమోతి, ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షుడు గోలి వసంత కుమార్ పిలుపు నిచ్చారు. ఆకునూరులో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఈనె ల 3న మంగళగిరి సీకే కన్వెన్షన్ హాల్లో రాష్ట్ర సర్పంచ్ల సంఘం, ఆంధ్రప్రదేశ్ పంచా యతీరాజ్ చాంబర్ ఆధ్వర్యంలో సదస్సు పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సదస్సు నిర్వహిస్తున్నా మన్నారు.సా యిపురం సర్పంచ్ షేక్ జాన్ బాషా, మద్రివాడ సర్పంచ్ వంపుగడల ఫ్రాన్సిస్ తదిత రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వసంతకుమార్, తిమోతి



దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - మైలవరం : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జి.కొండూరు మండలంలోని సిఎస్ఐ చర్చిలో సోమవారం వద్ధులు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేశారు. దాత గొడవర్తి ఆదయ్య కుటుంబ సభ్యులు నూతన సంవత్సరం సందర్భంగా అందజేశారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురువులు జి.ప్రభుదాసు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు బట్టపర్తి రాజు, సర్పంచి మండల అరుణ, మైలవరం ఏఎంసి డైరెక్టర్ బేతపూడి నిర్మల, బట్టపర్తి శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



వెండి సామాగ్రి పంపిణీ చేస్తున్న కొణిజేటి రమేష్ కుటుంబ సభ్యులు

రామునికి వెండి సామాగ్రి బహూకరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్ కొత్తపేటలోని అంగడాల వారి వీధిలో గల రామాలయంలో స్వామి వారికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొణిజేటి రమేష్ స్వామివారి హారతికి వినియోగించే వెండి సామాగ్రిని సోమవారం బహూకరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్వామి వారికి ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి వెండి వస్తువులను అందించారు. అనంతరం స్వామి వారికి పూజలు నిర్వహించారు. అదేవిధంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక వైధిక కార్యక్రమాలను నిర్వహించి విశేష అలంకారం చేశారు. కొణిజేటి రమేష్, కొణిజేటి సురేష్ దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వామి వారు విశేష మహిమ కలిగిన వారన్నారు. స్వామి వారికి చక్కని కార్యక్రమాలు జరుగటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో కొణిజేటి అక్షయ్, జీవీ రవికుమార్, కొణిజేటి అఖిల్, పీతా బుజ్జి, అమర్ తదితరులు పాల్గొన్నారు.

తెల్లకార్డుదారులకు ఉచిత వంటగ్యాస్ కనెక్షన్

ప్రజాశక్తి - భవానీపురం : దేశంలో అందరికీ వంటగ్యాస్ కనెక్షన్లు ఉండాలన్న లక్ష్యంతో ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన ఉజ్వల గ్యాస్ పథకంలో భాగంగా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి వంట గ్యాస్ కనెక్షన్ లేనివారికి ఉచితంగా ఉజ్వల పథకం కింద వంటగ్యాస్ కనెక్షన్లను అందజేయనున్నట్లు శ్రీభవాని గ్యాస్ కంపెనీ అధినేత గద్దె హరిబాబు చెప్పారు. ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను విద్యాధరపురంలోని శ్రీ భవానీ గ్యాస్ కంపెనీ ఆవరణలో గద్దె హరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి శ్రీభవాని గ్యాస్ సిబ్బందికి, డెలివరీ బాయ్‌లకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గద్దె హరిబాబు మాట్లాడుతూ వంటగ్యాస్ వినియోగదారులకు సరైన సేవలను అందజేయాలనే లక్ష్యంతో తాము పనిచేస్తున్నట్లు చెప్పారు. వంట గ్యాస్ డెలివరీ బాయ్‌లు వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లను అందజేసిన సమయంలో ఉచితంగా సిలిండర్‌ను చెక్ చేసి ఇవ్వాలని అన్నారు. వంట గ్యాస్ సిలిండర్‌ను ఇంటి వద్ద డెలివరీ తీసుకునే సమయంలో సిలిండర్ బరువు, సీల్ గమనించాలని వినియోగదారులను కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ గ్యాస్ సేల్స్ ఆఫీసర్ మంకేష్‌షా, శ్రీ భవాని గ్యాస్ కంపెనీ మేనేజర్ నీలిమ, రాము తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న చిన్నారులు





జగ్గయ్యపేటలో



కంచికచర్లలో

ప్రజాశక్తి కేలండర్ ఆవిష్కరణలు

ప్రజాశక్తి - మైలవరం : ప్రజాశక్తి దినపత్రిక 2024 నూతన క్యాలెండర్‌ను ఎఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి సోమవారం మండలంలోని చిలుకూరు వారి గూడెం గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజాశక్తి ప్రజల పక్షం పోరాటం చేస్తూ మంచి గుర్తింపు సాధించిందన్నారు. ప్రజాశక్తికి ఎంతో ఘన చరిత్ర కలదని, పాఠకుల అభిమానాన్ని చూరగొన్న పత్రిక ప్రజాశక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు పిఎసిఎస్ అధ్యక్షులు సిహెచ్.రామిరెడ్డి, సర్పంచి కె.నాగమల్లేశ్వరి, వైసిపి మైలవరం మండల సోషల్ మీడియా కన్వీనర్ వీర గౌడ్, రిపోర్టర్ రాజారెడ్డి, పాఠకులు అప్పిడి కష్ణారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** 2024 నూతన సంవత్సర ప్రజాశక్తి నందిగామ, కంచికచర్ల కేలండర్స్, డైరీలను నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు, ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య వైసిపి, టిడిపి కార్యాలయాలలో సోమవారం నందిగామలో ఆవిష్కరణ చేశారు. రాజకీయాలకు అతీతంగా ఇరు పార్టీల నాయకులను బ్యాలెన్స్ చేసుకుంటూ నిష్పక్షపాతంగా ప్రజాశక్తి రాస్తుందని, ప్రజాశక్తి యాజమాన్యం వారికి నాయకులు ప్రత్యేకముగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

న్యాయమూర్తుల అభినందనలు

ప్రజాశక్తి దినపత్రిక లాభాపేక్షతో కాకుండా ప్రజాసమస్యలపై నిత్యం వెలికి తీస్తూ ప్రజలను చైతన్య వంతులను చేస్తున్నారని నందిగామ 16వ అదనపు న్యాయస్థానం జిల్లా జడ్జి ఎన్.శ్రీనివాసరావు, సబ్‌కోర్టు జడ్జి వి.లక్ష్మీ రాజ్యం, అడిషనల్ జడ్జి షేక్ రియాజ్ అభినందించారు. ప్రజాశక్తి కేలండర్, డైరీలను న్యాయమూర్తులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి నందిగామ విలేకరి ఆకుల వెంకట నారాయణ, కంచికచర్ల విలేఖరి నాగమల్లేశ్వరరావు, వీరులపాడు విలేఖరి షేక్ లాల్ అహమ్మద్ గౌస్, చందర్లపాడు విలేఖరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కంచికచర్ల : ప్రజా సమస్యలు వెలికి తీసి, వాటి పరిష్కారానికి మార్గం చూపే ప్రజాశక్తి దినపత్రిక కషి అభినందనీయమని ఎంఎల్‌సి డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, నందిగామ ఎంఎల్ఎ డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. ప్రజాశక్తి దినపత్రిక మల్టీకలర్‌లో ముద్రించిన 2024 క్యాలెండర్‌ను సోమవారం వీరిరువురు వేర్వేరు కార్యక్రమాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వామపక్ష అభ్యుదయ వాదం గల ప్రజాశక్తి నేటి పోటీ ప్రపంచంలో ఒక పక్క ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూ, మరో పక్క నూతన సంవత్సరంతో పాటు వివిధ ప్రత్యేక దినాల్లో రంగురంగుల క్యాలెండర్, ప్రత్యేక సంచికలు తీసుకురావటం అభినందనీయమన్నారు. ప్రజాశక్తిలో పనిచేసే సిబ్బంది నీతి నిజాయితీతో పాటు నిబద్ధతతో పనిచేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ప్రజాశక్తి అభివృద్ధి చెంది, ఎన్నో సమస్యల పరిష్కారానికి ముందుపీఠిన నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల, చందర్లపాడు, నందిగామ, వీరులపాడు విలేకరులు ఎల్.నాగమల్లేశ్వరరావు, అరిగెల శ్రీనివాస్, లాల్ మహమ్మద్ గౌస్, ఒకుల నారాయణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ప్రజాశక్తి 2024 క్యాలెండర్‌ను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాశక్తి ప్రతి సంవత్సరం రంగురంగులతో మల్టీకలర్‌తో క్యాలెండర్‌ను తీసుకురావడం అభినందదాయకమని అన్నారు. పాఠకుల అభివృద్ధికి అనుగుణంగా ఈ పత్రికను ముందుకు తీసుకువెళ్లాలని, ప్రజాశక్తి ప్రజల పక్షాన నిలిచి సమస్యలు వెలుగు తీయటంలో ఆ సమస్యలు పరిష్కరించటంలో ముందుంటుందని, శ్రామిక, కర్షక, ఉద్యోగ పక్షాన నిలిచే పత్రిక ప్రజాశక్తిని రానున్న కాలంలో మరింత అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి నందిగామ డివిజన్ ఇన్‌ఛార్జ్ ఎం.శ్రీనివాసరావు, జగ్గయ్యపేట, వత్సవాయి ప్రజాశక్తి విలేకరులు జె.వెంకటరావు, కె రత్నబాబు పాల్గొన్నారు.



మైలవరంలో





నందిగామలో

పలుచోట్ల నూతన సంవత్సర వేడుకలు



62వ డివిజన్‌లో వేడుకల్లో బాబూరావు, తదితరులు

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 62, 63 డివిజన్లలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకొని తోటి వారికి సహాయ సహకారాలు అందించేలా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం చేసే పోరాటాల్లో ప్రజలందరూ కలిసి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణ, జిల్లా కమిటీ సభ్యులు కె.దుర్గారావు 62,63 డివిజన్ ఇన్‌ఛార్జ్ ఎన్.నాగేశ్వరరావు, నగర కమిటీ సభ్యులు చింతల శ్రీనివాస్, శాఖ కార్యదర్శులు రామాంజనేయులు, బొంగు రాంబాబు, డివిజన్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ పట్టణంలో స్థానిక వైసిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. కాకాని నగర్‌లో సోమవారం మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యని వారి కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, శుభాకాంక్షలు తెలియజేశారు. **తిరువూరు :** తిరువూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్స్‌పల్ జూనియర్ సివిల్ జడ్జి మోతీలాల్ కేక్ కట్ చేసి న్యాయవాదులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో, కార్యాలయాల్లో, టిడిపి, వైసిపి కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. **జగ్గయ్యపేట :** 2023కు వీడ్కోలు పలుకుతూ 2024 నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను జెండా ఊపి ప్రారంభించారు. సామినేని గృహంలో జరిగిన వేడుకల్లో పలువురు శుభాకాంక్షలు తెలిపి సామినేనికి గజమాల వేసి కేక్ కట్ చేశారు. టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ నూతన సంవత్సతం సందర్భంగా శ్రీరామ్ రాజగోపాల్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. **వన్‌టౌన్ :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నియోజకవర్గ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ – పోతిన విజయలక్ష్మి దంపతులు పాల్గొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియచేశారు.

కార్పెంటర్ల సంక్షేమానికి కృషి

వైసీపీ రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్

ప్రజాశక్తి - భవానీపురం : కార్పెంటర్ల సంక్షేమానికి కృషిచేస్తానని వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాసకుమార్ తెలిపారు. సోమవారం భవానీపురంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్ (వడ్రంగి) అసోసియేషన్ వారి నూతన సంవత్సర కేలండర్‌ను వైసిపి నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను ఉద్దేశించి ఆకుల మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా చేతి వృత్తులకు సరైన ఆదరణ లేక అంతరించి పోతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరి చేతివత్తిని గుర్తించి వారికి బోర్డ్ ఏర్పాటు చేయాలని, వారికి ఇఎస్ఐ. బీమా, సదుపాయం కల్పించాలని వత్తి పరంగా భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్ర వ్యాపితంగా సుమారు 40 మంది కార్పెంటర్లు ఈ అసోసియేషన్‌లో సభ్యులుగా ఉన్నారన్నారు. వారందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు తాటికొండ రంగబాబు మాట్లాడుతూ కలప కొనుగోలు చేసే టింబర్ డిపోలో పరికరాలు, మెటీరియల్ తదితర కొనుగోలు చేసే సమయాల్లో రాయితీల కోసం ప్రభుత్వం గుర్తిపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పొదిలి చంటిబాబు, అసోషియేషన్ నాయకులు శివప్రసాద్ చారి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కేలండర్ ఆవిష్కరిస్తున్న ఆకుల శ్రీనివాస కుమార్ తదితరులు

ప్రభుత్వం దిగి వచ్చే వరకూ పోరాటం

- 21వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె
- మచిలీపట్నంలో గంగిరెద్దుకు వినతిపత్రం


అవనిగడ్డలో మాట్లాడుతున్న వై.నరసింహారావు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : అంగన్వాడి కార్యకర్తలకు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలక్టరేట్ ధర్నా చౌక్ లో చేపట్టిన సమ్మె సోమవారానికి 21వ రోజుకు చేరుకుంది. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు సంక్రాంతి గంగి రెద్దుకు వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. సెక్టార్ కార్యదర్శి పి.రెజీనా రాణి, సెక్టార్ అధ్యక్ష రాలు నాంచారమ్మ , ,లక్ష్మి, అంజలి, విజయశ్రీ , సీతారత్నం, రత్నకుమారి, సుజాత, సౌజన్య, స్వర్ణలత. పలువురు అంగన్ వాడి కార్యకర్తలు,ఆయాలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని అంగన్వాడీల సంఘం నాయకులు రమాదేవి చెప్పారు. గన్నవరం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట చేపట్టిన ఆందోళన సోమవారం కొనసాగింది. ప్రభుత్వం సమ్మె పరిష్కరించే వరకూ పోరాటం కొనసాగిస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంగన్వాడీ సంఘం నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటుమిల్లి బస్టాండు దగ్గర ఏర్పాటు చేసిన శిబిరంలో అంగన్‌వాడీలు ఆటలు పాటలు ద్వారా నిరసన నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు లంక దాసుల అజయ్ ఘోష్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.**ప్రజాశక్తి-కంకిపాడు** : కంకిపాడు అంగనవాడి ప్రాజెక్టు ఆఫీస్ ముందు అంగన్వాడిలు నూతన సంవత్సరం సందర్భంగా నలుపు రంగు కేకు కట్ చేసి ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమాదేవి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, తాడింటి నరేష్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు నళిని కుమారి, ఎం రేవతి, సిహెచ్ విజయలక్ష్మి, ఎం కనకరత్నం, కాళిమ్మ,విజయలక్ష్మి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై నరసింహారావు సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. అదేవిధంగా జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న శిబిరం వద్దకు వచ్చి అంగన్వాడీ కార్యకర్తలకు సంఘీభావం తెలపడంతో పాటు వారి వద్దనే కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బండి ఆదిశేషు, ధో నే సహదేవుడు, కర్ర వెంకటేశ్వరరావు, సింగోతు ఏడుకొండలు, జనసేన పార్టీ నాయకులు రోహిత్ నాయుడు, తుంగల నరేష్, తదితరులు పాల్గొనగా అంగన్వాడి యూనియన్ నాయకులు నిర్మల జ్యోతి, ఏ నాగమణి, గాదె సుశీల, కే పాములమ్మ కాశి హంస, కే విజయరాణి, ఎం సుధారాణి లతోపాటు నాలుగు మండ లాల అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మొవ్వ** : సిడిపిఓ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో దీక్షను కొనసాగించారు.మొవ్వ ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు విజయలక్ష్మీ, రాజారత్నం, కోశాధికారి గంగాభవాని, సీఐటీయూ నాయకులు కరీముల్లా కార్యక్రమాలను పర్యవేక్షించారు.


గన్నవరంలో...


మొవ్వలో...


బంటుమిల్లిలో..



కంకిపాడులో...


పోస్టుకార్డుల ద్వారా నిరసన తెలియజేస్తున్న ఉద్యోగులు

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా): సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయ మైన డిమాండ్స్ పరిష్కరించాలని, గత ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జెఎసి) ఆధ్వర్యంలో కలక్టరేట్ ధర్నా చౌక్ లో చేపట్టిన సమ్మె సోమవారానికి 13 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు పోస్ట్ కార్డులు రాసి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జెఎసి) జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల పి.పోతురాజు ,ఎస్.శివ నాగరాజు లు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎల్ రాజేష్ బాబు, ప్రోగ్రామింగ్ కో-ఆర్డినేటర్ ఎం.నాగార్జున, కోశాధికారి ఎం.ప్రశాంతి తో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి ఉయ్యూరు : ఆర్‌సీఎం చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో టీడీపీ నాయకులు దేవి నేని గౌతమ్, స్మిత పాల్గొన్నారు. ఈసందర్భంగా క్రైస్తవులు, నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. **ప్రజాశక్తి- పెదపారుపూడి** : మండల కేంద్రమైన పెదపారుపూడి రక్షణ సైన్ దేవాలయంలో సంఘ కాపరి విజయ్ కుమార్ కేకును కట్ చేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. సంఘ పెద్దలు దగాని జోసఫ్ నత్తా భూషణ్ కుమార్, గూడపాటి భాస్కరరావు, పీ కా పద్మ ,గుమ్మడి ఏసు మరియు దగాని గ్రేస్ పాల్గొన్నారు .

యార్లగడ్డ ఆధ్వర్యాన వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం : ఆర్టీసీ బస్టాండ్ కు సమీపంలో కాసరనేని రంగబాబు స్థలంలో టిడిపి గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. తెలుగు యువత ఏర్పాటు చేసిన భారీ కేకును వెంకట్రావు కట్ చేసి అందరికీ పంచారు. అందరికీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి కంచుకోట గన్నవరం అని తెలిపారు. ప్రజల అండతో వచ్చే ఎన్నికల్లో నియోజక వర్గంలో పసుపు జెండా రెపరెపలాడుతుందని వెంకట్రావు ధీమా వ్యక్తం చేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, గన్నవరం మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు జాస్తి శ్రీధర్ రావు, గన్నవరం వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీటీసీ సభ్యులు మద్ది నేని వెంకటేశ్వరరావు, పడమట రంగారావు, నాయకులు ఆళ్ళ గోపాలకృష్ణ, మూల్పూరి కళ్యాణి పాల్గొన్నారు.






ప్రజాశక్తి కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : నిరంతరం ప్రజా సమస్యలు వెలికి తీసి వాటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ప్రజాశక్తి దినపత్రిక నిర్వాహకులకు, సిబ్బందికి ఎంపీపీ కొడాలి సురేష్ అభినందనలు తెలిపారు. స్థానిక మండల పరిషత్ ఎంపీపీ సమావేశపు హాల్లో ప్రజాశక్తి 2024 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల న్యాయమైన హక్కులను, సమస్యలను ప్రజాప్రతినిధుల, అధికారుల దష్టికి తీసుకెళ్లేందుకే ప్రజాశక్తి దినపత్రిక పనిచేస్తుందని, ఈ పత్రికకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దారపు శ్రీనివాస్, గుడ్లవల్లేరు పంచాయతీ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు, సిపిఎం పార్టీ నాయకులు పిడుగు దేవసహాయం, ప్రజాశక్తి విలేకరి కె. కోటయ్య, లవ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎపిఎన్‌జివోస్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక రాజేంద్రనగర్‌లోని మాజీమంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు స్వగృహంలో ఎపిఎన్‌జివోస్ అసోసియేషన్ 2024 క్యాలెండర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ తాలూకా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ ఫరీద్‌బాషా, గోగులమూడి రాజేంద్రప్రసాద్, సభ్యులు సోమశేఖర్, మహేష్, శ్రీనివాస్, కిరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న కొడాలి నాని

యుటిఎఫ్ కేలండర్ల ఆవిష్కరణ



గన్నవరంలో యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రవి



అవనిగడ్డలో కేలండర్ ఆవిష్కరిస్తున్న బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-గన్నవరం : యుటిఎఫ్ క్యాలెండర్ ను సోమవారం గన్నవరం ఎంపీపీ అనగాని రవి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. యుటిఎఫ్ నాయకులు ఆయన్ని కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంఘ క్యాలెండర్ ను ఆవిష్కరింప చేశారు. అనంతరం జడ్పీటీసీ ఎలిజిబెత్ రాణి, ఎంపీడీఓ సత్య కుమార్ , ఎంఈఓ,1 కె.రవికూమార్ ను కలిశారు. బాలోత్సవాల కార్యదర్శి కర్రా వరప్రసాద్ సబ్ ట్రెజరీ ఉద్యోగులను కలిసి శుభాకాంక్షలు చెప్పారు. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్ , యుటిఎఫ్ గన్నవరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, జి.వి.రవిబాబు,జి.రాజబాబు, మండల కోశాధికారి డి.శివప్రసాద్, జిల్లా పూర్వపు కార్యదర్శి డి.శ్రీనివాస్ నాయక్ మండల నాయకులు బి.జ్ఞానానందం, జి.గోవిందరాజులు, డి.కుమార్, పి.బాలశౌరి, యం. చలపతిరావు, ఎల్.శివశంకరావు , రంగారావు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ** : యుటిఎఫ్ 2024 క్యాలెండర్ను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆవిష్కరించారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఆదివారం యూటీఎఫ్ నాయకులు బుద్ధ ప్రసాదను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ 2024 క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాబోయే తన ప్రభుత్వం ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యలను పరిష్క రిస్తుందని ఈ నూతన సంవత్సరంలో ఉపాధ్యాయుల ఉద్యోగులకు మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి కనకారావు, బిజెగోపాలకష్ణ, బుజ్జి బాబు, కొండవీటి అశోక్, నాలుగు మండలాలకు చెందిన యుటిఎఫ్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.



సిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ : నగర పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా కేక్ కట్ చేసి అధికారులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు విశాల్ గున్ని , అజిత వేజెండ్ల, ఎబిటి సి.ఉదయ రాణి, మోకా సత్తిబాబు, కె.చక్రవర్తి, ఎడిసిపిలు సి.హెచ్.లక్ష్మీపతి , జి.వి.రమణమూర్తి, బి.ప్రసాద్, శ్రీనివాసరావు, ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు పాల్గొని కేక్ కట్ చేసి జర్నలిస్టులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఒ.శాంతిశ్రీ, రవూఫ్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఎపిబిజెఎ) రాష్ట్ర కార్యదర్శి వీసం శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు హలీమ్, జి.వి.రంగారెడ్డి, ఫెడరేషన్ నగర అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్, నగర నాయకులు జెవి.శ్రీనివాసరావు, వి.యు.ఫణికుమార్, బాషా, కె.శ్రీనివాసరావు, వి.కృష్ణారెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మున్సిపల్ కార్మికుడు మృతి

(మొదటి పేజీ తరువాయి)

నగరంలోని బ్రహ్మంగారి మఠం వద్ద ఉన్న ఎఇ-1 వాటర్ సప్లైలో ఆప్కాస్ కింద పనిచేస్తున్నాడు. ఆదివారం విజయవాడలో జరిగిన మున్సిపల్ సమ్మెలో పాల్గొన్న నరసింహారావు...తనకు ఆరోగ్యం బాగోలేక నీరసంగా ఉందని, ఇంటికి వెళ్తానని చెప్పాడు. వాంబే కాలనీ హెచ్ బ్లాకులో తన నివాసానికి వెళ్లిన అనంతరం ఆకస్మికంగా గుండెపోటు రావడంతో కుప్పకూలి చనిపోయాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. నరసింహారావు అంత్యక్రియలు సోమవారం జరిగాయి.

నరసింహారావుకు నేతల నివాళి

నరసింహారావు మృతదేహాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తదితరులు సందర్శించి నివాళు లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈసందర్భంగా బాబూరావు మాట్లాడుతూ మృతిచెందిన కార్మికుని కుటుంబానికి ప్రభుత్వ పరంగా వచ్చే రూ.2 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, మట్టి ఖర్చులు, పిఎఫ్ నిధులు వెంటనే ఇప్పించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనిభారం పెరిగి అనేక మంది వాటర్ వర్క్స్ కార్మికులు అనారోగ్యాల బారిన పడుతున్నారని, కొందరు మత్యువాత పడుతున్నారన్నారు. సిబ్బందిని పెంచి 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు. నరసింహారావు చనిపోయిన విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, పశ్చిమ సిటీ కార్యదర్శి, సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు, వాటర్ వర్క్స్ నాయకులు వేముల జైపాల్, కిరణ్, రాము, శివ, ఖాదర్, సతీష్, దుర్గారావు, నాగరాజు, అప్పారావు, నాని తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో విఎంసి అభివృద్ధికి కృషి చేయాలి

మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్





ప్రజాశక్తి - విజయవాడ : నగరాభివద్ధికి మూలకారకులు కార్పొరేషన్ సిబ్బందేనని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో మేయర్ చాంబర్లో సోమవారం ఆమెను కార్పొరేషన్ సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆమెను కలిసి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే విఎంసిలోని వివిధ విభాగాల శాఖాధిపతులు తమ సిబ్బందితో మేయర్ భాగ్యలక్ష్మిని, కమిషనర్ స్వప్నిల్ దినకర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ అందరూ సమన్వయంతో నగరాన్ని ముందంజలో ఉంచాలన్నారు. ప్రజల శ్రేయస్సుకు కృషి చేయాలన్నారు. డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతూ శైలజ, వైసిపి ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ, అడిషనల్ కమిషనర్ జనరల్ కె.శకుంతల, అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ కె.వి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ పి.రత్నావళి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ డి.వెంకటలక్ష్మి, డిప్యూటీ సిటీ ప్లానర్ జూబిన్ సెవెన్ రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మినిస్ట్రియల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు తదితరులు మేయర్, కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

రేపు స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ 7వ స్నాతకోత్సవం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్పీఎవీ) 7వ స్నాతకోత్సవం ఈనెల 3వ తేదీ ఉదయం 11 గంటలకు కళాశాల ఆవరణలో జరుగుతుంది. నేషనల్ యాంటీ ర్యాగింగ్ మానిటరింగ్ కమిటీ చైర్మన్, భారత ప్రభుత్వ యూపీఎస్సీ మాజీ సభ్యుడు ఎయిర్ మార్షల్ డాక్టర్ అజిత్ శంకర్రావ్ భోంస్లే (రిటైర్డ్) ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఎస్పీఎవీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్ పర్సన్ డాక్టర్ అమోఘ్ కుమార్ గుప్తా అధ్యక్షతన జరిగే ఈకార్యక్రమంలో ఎస్పీఎవీ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ రమేశ్ శ్రీకొండ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో 2023లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 243 మంది విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేస్తారు. వీరిలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విద్యార్థులు 78 మంది, బ్యాచిలర్ ఆఫ్ ప్లానింగ్ విద్యార్థులు 23 మంది, బ్యాచిలర్ ఆఫ్ బిల్డింగ్ సైన్స్ విద్యార్థి ఒకరు, సస్టెయినబుల్ ఆర్కిటెక్చర్ పీజీ విద్యార్థి ఒకరు, మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సస్టెయినబుల్ ఆర్కిటెక్చర్) విద్యార్థులు 20 మంది, మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్చర్) విద్యార్థులు 20 మంది, మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (ఆర్కిటెక్చరల్ కన్జర్వేషన్) విద్యార్థులు 15 మంది, బిల్డింగ్ ఇంజినీరింగ్ అండ్ మేనేజ్ మెంట్ విద్యార్థులు 21 మంది, మాస్టర్ ఆఫ్ ప్లానింగ్ (ఎన్విరాన్ మెంటల్ ప్లానింగ్ అండ్ మేనేజ్ మెంట్) విద్యార్థులు 19 మంది, మాస్టర్ ఆఫ్ ప్లానింగ్ (ట్రాన్స్ పోర్టేషన్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ప్లానింగ్) విద్యార్థులు 17 మంది, మాస్టర్ ఆఫ్ ప్లానింగ్ (అర్బన్ అండ్ రీజినల్ ప్లానింగ్) విద్యార్థులు 23 మంది, డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ విద్యార్థులు 05 మంది ఉన్నారు.

సమిష్టి కృషితో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం : కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు పారదర్శకమైన సేవలు అందించి.. అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో అధికారులు సమిష్టి కృషి, సమన్వయంతో ముందుడుగు వేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులకు సూచించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావును కలెక్టరేట్‌లో జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, సన్నిహితులు, శ్రేయోభిలాషులు కలిసి శుభాకాంక్షలు అందజేశారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావుతోపాటు వివిధ శాఖల అధికారులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆర్‌డీవోలు పి.సాయిబాబు, కె.మాధవి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డ్వామా పీడీ జె.సునీత, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, సహకార అధికారి సీహెచ్ శైలజ, కలెక్టరేట్ ఏవో ఇంతియాజ్ బాషా, సాంఘిక సంక్షేమ అధికారి విజయభారతి, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, పౌర సరఫరాల అధికారి జి.మోహనబాబు, పశుసంవర్ధక శాఖ అధికారి విద్యాసాగర్, పంచాయతీరాజ్ ఎస్‌ఈ వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ అధికారి రుక్మాంగదయ్య, ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డాక్టర్ జె.సుమన్, హౌసింగ్ పీడీ రజనీ కుమారి, వీఎంసీ అదనపు కమిషనర్ సత్యవతి, పరిశ్రమల శాఖ జీఎం సుధాకర్, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, సమగ్రశిక్ష పీవో జి.మహేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారి బాలాజీ కుమార్, డీఈవో సీవీ రేణుక, ఆర్ అండ్ బీ ఎస్‌ఈ విజయశ్రీ తదితరులు ఉన్నారు.



సమాచార, పౌర సంబంధాల శాఖకు మరింత వన్నెతేవాలి

అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత

ప్రజాశక్తి-విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేసి, ప్రజల అభిప్రాయాను, ఆకాంక్షలను ప్రభుత్వానికి తెలియజేయడంలో వారధిగా ఉన్న సమాచార, పౌర సంబంధాల శాఖకు మరింత వన్నెతెచ్చేలా సమన్వయంతో పనిచేయాలని ఆ శాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత ఆకాంక్షించారు. స్థానిక రాష్ట్ర ప్రభుత్వ అతిథి గహం ఆవరణలోని జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు స్వర్ణలత ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి అధికారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి, అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి నేతత్వంలో విప్లవాత్మక పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తోందన్నారు. ఈ పథకాలు, కార్యక్రమాలు పూర్తిస్థాయిలో విజయవంతం చేయడంలో సమాచార, పౌర సంబంధాల శాఖ కషి చాలా గొప్పదన్నారు. 2024లోనూ శాఖ అధికారులు, సిబ్బంది కొత్త ఉత్సాహంతో పనిచేసి శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, పీఆర్‌వో వీవీ ప్రసాద్, ఏఐఈ వి.వరప్రసాద్, ఏవీఎస్ ఎ.సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



జిల్లా సమాచారశాఖ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత





డిజిపికి సిపి, డిసిపి నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర డిజిపి కార్యాలయంలో డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డిని సోమవారం నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే డిప్యూటీ పోలీస్ కమిషనర్ (డిసిపి) విశాల్ గున్ని కూడా డిజిపిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సరం కేక్ కట్ చేసిన సిపి

నగరంలోని ఐజిఎంసి స్టేడియం సమీపంలోని వ్యాస్ కాంప్లెక్స్ వద్ద నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా నూతన సంవత్సరం కేక్ కట్ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ శాంతి సామరస్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిపి కె.చక్రవర్తి, ఎడిసిపిలు డి.ప్రసాద్, శ్రీనివాసరావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

విశాల్ గున్నికి పలువురు అభినందనలు

ప్రజాశక్తి - విజయవాడ, అర్బన్ : నగర డిసిపి విశాల్ గున్ని డిఐజిగా ప్రమోషన్ పొందారు. నగరంలోని ఆయన కార్యాలయంలో ప్రమోషన్ బాధ్యతలు స్వీకరించారు. ఆయనను విజయవాడ ఎగ్జిబిషన్ నిర్వాహకులు అడపా ప్రభాకర్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ పుష్పగుచ్ఛం అందచేసి సత్కరించారు.



ప్రజాశక్తి
జిల్లా వార్తలు
మంగళవారం 2 జనవరి 2024

వైసిపి, టిడిపి,జనసేన కార్యాలయాల్లో వేడుకలు



అన్నదానం చేస్తున్న కొల్లు రవీంద్ర



కేక్ కట్ చేస్తున్న జనసేన నాయకులు బండి రామకృష్ణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర నివాసంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా ప్రముఖులు, పార్టీ నాయకులు, వర్తక, వాణిజ్య సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, ప్రముఖ న్యాయవాదులు, ఉద్యోగ సంఘాలు, మహిళా సంఘాలు, కొల్లు రవీంద్ర ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రవీంద్ర మాట్లాడుతూ బందరు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. అలాగే టిడిపి జిల్లా అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణ రావు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాదు, బత్తిన దాసు, బోలో హరిబాబు, కట్ట అంజిబాబు, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు హసీంబేగ్, పెడన జడ్పిటిసి అర్జా నగేష్, 19 వాడివిజన్ కార్పొరేటర్ వరపల్లి అనిత, 27వ డివిజన్ కార్పొరేటర్ రాము (రాళ్ల కొట్టు), సుధాకర్ కార్పొరేటర్, ఎండి అజీమ్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కె భాజాని, తదితరులు ఉన్నారు.

జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : జనసేనపార్టీ మచిలీపట్నం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణను ప్రముఖులు వివిధ సంఘాల నాయకులు, ఆర్కే సంస్థ ఉద్యోగులు, జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు మండల రూరల్ పార్టీ జన సైనికులు బండి రామకష్ణను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండి రామకష్ణ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభాలు అందించాలని దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కాంక్షించారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, కార్పొరేటర్ నాగ ఛాయాదేవి వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్, మత్స్యకార నాయకులు మోకా రవి డివిజన్ ఇన్చార్జిలు జనసేన పార్టీ నాయకులు కర్రి మహేష్, పినిశెట్టి వేణు, శివ, కొండా మేస్త్రి, వీరబాబు సుదర్శన్, బుజ్జి ,రామ్ జ్యోతి పాల్గొన్నారు. **ప్రజాశక్తి గూడూరు :** పెడన నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కష్ణ ప్రసాద్‌ను నాగేశ్వరావుపేటలోని ఆయన నివాసంలో కలిసి గూడూరు టిడిపి నాయకులు సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గూడూరు మండల టిడిపి అధ్యక్షులు పోతన స్వామి, గోపి నాగబాబు, ఎన్ ఏ బేగ్, కట్ట మునేశ్వరరావు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నానికి శుభాకాంక్షలు
తెలుపుతున్న మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ

ఎమ్మెల్యే కొడాలి నాని శుభాకాంక్షలు

నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరికీ శభం కలగాలని మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆకాంక్షించారు. సోమవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని మాజీ మంత్రి నాని స్వగృహంలో ఎమ్మెల్యేకు వివిధ శాఖల అధికారులు , పార్టీ నాయకులు స్వచ్ఛంద సేవా సంస్థలకుచెందిన పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



నుగలాపును సత్కరిస్తున్న దృశ్యం

రైతులు, కార్మికులకు మేలు జరగాలి
మాజీ మున్సిపల్ చైర్మన్ నుగలాపు

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక ఆటోనగర్‌లోని శ్రీశ్రీనివాస ఆటో ఇంజనీరింగ్ వర్క్స్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన నూతన సంవత్సర వేడుకలను మున్సిపల్ మాజీ చైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు, శ్రీశ్రీనివాసా ఇండస్ట్రీ డైరెక్టర్ నుగలాపు సురేష్‌బాబులు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర కేక్‌ను నుగలాపు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు నుగలాపును సత్కరించారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె



పెనమలూరు : వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ కార్మికులు సోమవారం ఏడవ రోజు సమ్మె కొనసాగించారు. నూతన సంవత్సరం సందర్భంగా టెంటు వద్దే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పెనమలూరు మండలం సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలోనైనా కార్మికుల న్యాయమైన కోరికలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు అధ్యక్షురాలు యనమల సరళ, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు కార్యదర్శి మధిర ఏడుకొండలరావు, తాడిగడప మున్సిపాలిటీ కోశాధికారి చోప్పర రత్న కరుణ, కంచర్ల పద్మ, గుడికందుల రామ్మోహన్‌రావు, తమ్మిశెట్టి దుర్గారావు, పత్తి బూజులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణ



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నూతన సంవత్సరం సందర్భంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన ' యుటిఎఫ్ డైరీ - 2024 'ని ఎన్‌టిఆర్ జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక సోమవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, ప్రదాన కార్యదర్శిలు కె.శ్రీనివాసరావు, ఏ.సుందరయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి. మనోహర్ కుమార్, జిల్లా కోశాధికారి పి.నాగేశ్వరరావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఏ.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

డిటిఎఫ్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి విస్సన్నపేట : మండలంలోని మండల కార్యాలయం ఎదుట ఎంపిపి పిల్లి మెర్సీ వనజాక్షి రాజేష్ దంపతులు మీదగా డిటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.డిటిఎఫ్ జిల్లా జనరల్ సెక్రెటరీ అరుణ, డి.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు గంధం రామారావు, డిటిఎఫ్ మండల అధ్యక్షులు భూక్య రామారావు, డిటిఎఫ్ నాయకులు యాకోబు, భూషణం, శ్రీనివాసరావు, జయరావు పాల్గొన్నారు

వడ్డీ వ్యాపారుల ఆగడాలు

● దందాలతో ముక్కుపిండి వసూలు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : వడ్డీ వ్యాపారం పేద, మధ్యతరగతి ప్రజల ప్రాణాలను కాటేస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఈ వ్యాపారంతో పలుకుబడి కలిగిన వారు కోట్లాది రూపాయలు దండుకుంటూ కుబేరులవుతుంటే ఆర్థిక బలహీనతలతో అప్పు తీసుకున్న పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు తమ ఆస్తులను తనఖా పెట్టి, వాటిని విడిపించుకోలేని పరిస్థితుల్లో మానసిక వేదనకు గురవుతున్నారు. ఎదుటి వారి కష్టాలను ఆసరాగా తీసుకుంటున్న అత్యవసరంగా నగదు అవసరమై వచ్చిన వారి నిస్సహాయతను ఆసరాగా చేసుకుని వడ్డీ మీద వడ్డీ వేస్తూ వారి శ్రమను జలగల్లా పీల్చుకుంటున్నారు. బారువడ్డీ, చక్రవడ్డీ అంటూ అసలు కన్నా వడ్డీయే ఎక్కువగా లాగేస్తున్నారు. ప్రభుత్వ లైసెన్స్ లతో వడ్డీ వ్యాపారం నిర్వహించే వారు సంఖ్య బాపులపాడు మండలంలో నామ మాత్రంగానే ఉంది. ఎటువంటి అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారం నిర్వహించే వారి సంఖ్యే వేలల్లో ఉంటుంది. లైసెన్సులేకుండా వందల కోట్ల రూపాయల వ్యాపారం సాగుతున్నప్పటికి, సంబంధిత శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరి



స్తున్నారనే ఆరోపణలున్నాయి. వడ్డీ వ్యాపారంలో ఆస్తులు తనఖా పెట్టుకుని అప్పులు ఇవ్వడం ఒకపద్దతి అయితే, ప్రామిసరి నోటు మీద అప్పులు ఇవ్వడం రెండో పద్దతి కాగా, ఎటువంటి ఆస్తులు, నోట్లు లేకుండా అప్పులు ఇవ్వడం మూడో పద్ధతి. ఏ పద్ధతిలో అప్పు తీసుకున్నా, వడ్డీవ్యాపారుల చక్రబంధంలో చిక్కుకు న్నట్లే. అప్పు తీసుకుని ఆపై కిస్తీలు చెల్లించే స్తోమతులేక, అసలు తీర్చే దారిలేక అనేకమంది బాధితులు మానసిక వేదనకు గురవుతున్నారు.ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. వడ్డీ వ్యాపారుల భారినపడి పోలీసులను ఆశ్రయిస్తున్నప్పటికీ, వారు కూడా రాజకీయ ఒత్తిళ్లకు లొంగి ప్రైవేటు పంచాయతీలు చేసుకోమని ఉచిత సలహాలు ఇస్తున్న సంఘటన కూడా చోటు చేసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అవసరాన్ని బట్టి ఇళ్ల స్థలాలు, భూములను హామీగా తనఖా పెట్టి అప్పులు తీసుకుంటున్నారు. ఉద్యోగులైతే వారి ఏటిఎం కార్డులు, చెక్కులను హామీగా పెట్టి అప్పు తీసుకుం టున్నారు. ప్రజల అవసరాన్ని బట్టి రూ.10 నుంచి రూ. 30లకు వడ్డీ కింద వసూలు చేస్తున్నారు. కొంతమంది వడ్డీవ్యాపారులు గడువులోపు అప్పు తీర్చకపోతే ఆ ఆస్తి తమకు చెందేలా స్వాధీన అగ్రిమెంట్ రాయించుకుంటున్నారు.

బతుకు బండిపై కత్తి : వ్యాపారులు తమ వద్దకు అప్పుకోసం వచ్చేవారి అవసరాలను బట్టి ఒక్కొక్కరితో ఒక్కోలా వడ్డీ వసూలు చేస్తున్నారు. చిన్నచిన్న వ్యాపారులు ఏరోజుకారోజు జరిగే వ్యాపారం మీద ఆధారపడి జీవిస్తుంటారు. అలాంటివారు పెట్టుబడి కోసం డెయిలీ ఫైనాన్స వారిని ఆశ్రయిస్తుంటారు. సాయంత్రం సమయంలో కూరగాయల మార్కెట్లు, టీకొట్టులు, చిరు వ్యాపారులు, పాన్‌టేలాలు, ఆటో, జీపు డ్రైవర్ల నుంచి వడ్డీ వసూలు చేస్తుంటారు. రోజువారిగా వసూలు చేసే వారు రూ.10 వేల అప్పు కోసం ముందుగానే 1500 వందలు వడ్డీ కింద తీసుకొని రూ.8500 ఇస్తారు. అప్పు తీసుకున్నవాడు రోజుకు రూ.100 చొప్పున 100 రోజుల పాటు చెల్లిస్తే రూ.10 వేల అప్పు తీరుతుంది. అంటే 100 రోజులకు రూ.1500 వడ్డీ అన్నమాట. ఈ లెక్కన వడ్డీ వ్యాపారులు సాగిస్తున్న దందా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.



మాట్లాడుతున్న వై.నరసింహారావు

బిజెపి పాలనలో పెరిగిన నిరుద్యోగం

● సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

ప్రజాశక్తి-చల్లపల్లి : దేశాన్ని మత రాజ్యాంగ చేసేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు అన్నారు. సోమవారం స్థానిక శ్రామిక గుంటూరు బాపనయ్య భవనంలో చల్లపల్లి మండల సమావేశం మహమ్మద్ కరీముల్లా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వై నరసింహారావు మాట్లాడుతూ ఇటీవల పార్లమెంటు భవనంలో జరిగిన దాడిపై ప్రశ్నించిన పార్లమెంట్ సభ్యులను బయటకు పంపిన పంపించిన ఘనత మోడీ ప్రభుత్వం దక్కిందన్నారు. దేశంలో రాజ్యాంగ అపహాస్యం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వ పాలనలో నిరుద్యోగం పెరిగిందని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానంటాయన్నారు. మోడీ పరిపాలనలో అధికారులకు ప్రజలకు సంబంధాలు ఉండమన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. మతాల మధ్య కులాల మధ్య మళ్లీ ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. హిందువులందరినీ ఒక్కటిగా చేసి రాజకీయ లబ్ధి పొందాలని బిజెపి నాయకులు చూస్తున్నారన్నారు. రైతు కార్మిక కర్షక వర్గాలు జర్నలిస్టులు, అభ్యుదయవాదులను మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. ప్రశ్నించిన వారిని పై జైల్లో పెట్టి హింసిస్తున్నారని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో పలువురు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

3న 'పోరుబాటు'ను విజయవంతం చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగస్తులకు ప్రతి నెలా 1వ తేదీన జీతాలు ఇవ్వాలని, ఉద్యోగులకు సంబంధించిన పిఎఫ్, పార్టు పేమెంట్ వంటి సమస్యలు పరిష్కారం కోరుతూ ఈనెల 3వ తేదీన యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యస్.పి. మనోహర్ కుమార్ అన్నారు. గవర్నరుపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో పోరుబాటకు సంబంధించిన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరుతూ సోమవారం సదస్సు జరిగింది. ఈసందర్భంగా మనోహర్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కొరకు ఈనెల 3వ తేదీన జిల్లా కేంద్రాలలో 12 గంటల పాటు ధర్నా కార్యక్రమం జరుగుతుందని ఇందులో టీచర్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఉద్యోగులకు సంబంధించిన పిఎఫ్ పార్టు పేమెంట్, ఫైనల్ పేమెంట్‌లు, సరెండర్ బకాయిలు, పిఆర్‌సి అరియర్స్ కలిపి 18096 కోట్లు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఒకటవ తేదీన జీతాలు ఇవ్వకుండా ఈప్రభుత్వం 15వ తేదీ వరరకు పెండింగ్‌లో పెట్టడం వల్ల బ్యాంకు లోన్లు ఉన్న ఉద్యోగులు సకాలంలో చెల్లించక భారీ పెనాల్టీ చెల్లించుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశ్వారు. ఉద్యోగులు నెలవారీ కుటుంబ అవసరాలు తీర్చుకోవడానికి కూడా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కాబట్టి ప్రతి నెలా ఒకటవ తేదీన జీతాలు చెల్లించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి శ్రీనివాసరావు., ఏ.సుందరయ్య పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మనోహర్

అధికారులను కలిసిన కమిషనర్



ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ సి హెచ్.వెంకటేశ్వర్లు, ఎఇ సాయిగణేష్, సిబ్బంది ఆర్ఐ రవితేజ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ ఢిల్లీ రావును, జాయింట్ కలెక్టర్, అదనపు మెజిస్ట్రేట్ సంపత్ కుమార్‌ను విజయ వాడలోని వారి వారి బంగ్లాలో కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. విజయవాడ సబ్ కలెక్టర్, కొండపల్లి మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌ను విజయవాడలోని వారి కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌ను వారి స్వగహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పెట్టుబడులపై జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న వేళ, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తుందని, పెట్టుబడుల విషయంలో జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని ఎన్ఎస్ఇ సిఇఒ అశిష్ కుమార్ చౌహాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ నూతన సంవత్సరంలో వివేకం, శ్రద్ధతో ఆర్థిక వృద్ధికి సంబంధించిన ప్రయాణాన్ని ప్రారంభించాలన్నారు. స్టాక్ మార్కెట్ ద్వారా చేసే పెట్టుబడి దీర్ఘకాల సంపద సృష్టికోసం ఉద్దేశించబడిందన్నారు. స్టాక్ మార్కెట్‌కు కొత్తవారైనా లేదా నిపుణులు కాకపోయినా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. 2024 సంతోషంగానూ, సంపన్నంగానూ ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

సిపిఎం అభిమాని నాగేశ్వరరావు మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : సిపిఎం సానుభూతిపరుడు చిలక నాగేశ్వరరావు (80) సోమవారం మృతిచెందారు. మండలంలోని మంగోళ్లు గ్రామానికి చెందిన నాగేశ్వరరావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతు న్నారు. ఆయన సిపిఎం గ్రామ నాయకులుగా పనిచేశారు. ఆయనకు భార్య కష్ణవేణి కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. పెద్ద కుమారుడు భాను ప్రసాద్ జన విజ్ఞాన వేదికలో కొంతకాలంగా పనిచేశారు. తర్వాత ఆర్ఎంపి డాక్టర్‌గా అనిగండ్లపాడులో స్థిరపడ్డారు. రెండవ కుమారుడు చలపతి, వ్యవసాయ కార్మికుడిగా ఉన్నారు. విషయం తెలుసుకున్న పార్టీ సభ్యులు దేవినేని లక్ష్మీనారాయణ పటేల్, పార్టీ జెండాను కప్పి నివాళు లర్పించారు. పార్టీ సానుభూతిపరులు ఎస్‌కె.నబీ, నెల్లూరు మాధవ్, కొమ్మినేని వెంకటేశ్వర్లు, నల్లబోతుల లక్ష్మీనారాయణ, ఆదినారాయణ, దాసు సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



మాజీ సైనిక సిబ్బందికి ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మాజీ సైనిక సిబ్బందికి వివిధ విభాగాలలో పనిచేసేందుకు, సైనిక సిబ్బంది కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంఆ కృషి చేస్తున్నట్లు అమెజాన్ మార్కెటింగ్ టెక్నాలజీ ఉపాధ్యక్షురాలు దీప్తి వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా కోస్ట్ గార్డు సంస్థతో అమెజాన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలియచేశారు. సంస్థ అభివృద్ధితో పాటు ఇతర అంశాలలో సహకారానికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని నూతన కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్క వినియోగదారునికి దగ్గరయ్యే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.

దుర్గగుడి కేలండర్‌ను ఆవిష్కరించిన సిఎం



కేలండర్ ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఆలయ అధికారులు, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం దుర్గమ్మ దేవాలయ నూతన కేలండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుర్గగుడి ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ కార్యనిర్వాహణాధికారి రామరావు సోమవారం సిఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆలయ వేదపండితులచే వేదాశీర్వచనం అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, శ్రీ అమ్మవారి ప్రసాదం, వస్త్రం, చిత్రపటంను అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆలయ నూతన సంవత్సరం క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి, విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు , తూర్పు ఇంచార్జి దేవినేని అవినాష్, ఆలయ వైదిక సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తక మహోత్సవ్‌లో వినూత్న కార్యక్రమం



మాట్లాడుతున్న వక్తలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ వారి పుస్తక మహెూత్సవ్‌లో సోమవారం వినూత్న కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు. బుక్ ఫెస్టివల్‌లోని ప్రదాన వేదిక కేతు విశ్వనాథరెడ్డి వేదికపై మీకు నచ్చిన పుస్తకం, లేదా మీకు నచ్చిన రచయితపై ఐదు నిముషాలు మాట్లాడటం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈసందర్భంగా పలువురు నగర ప్రముఖులు, విద్యార్థులు తమకు నచ్చిన పుస్తకం గురించి మాట్లాడటం ఆకట్టుకుంది. ముఖ్యంగా విద్యార్థులు తమకు నచ్చిన పుస్తకం గురించి చక్కగా తెలియచేశారు. ఈకార్యక్రమాన్ని శ్రీ శ్రీ విశ్వేశ్వరరావు, వొర ప్రసాద్‌లు నిర్వహించారు.

నేటి కార్యక్రమాలు....

సాయంత్రం 5.30 గంటలకు కీర్తిశేషులు అవంత్స సోమసుందర్ శత జయంతి సభ జరుగుతుంది. ఈకార్యక్రమంలో వక్తలుగా క్రాంతి శ్రీనివాస్, జ్యోసుల కృష్ణబాబు, జానకీరామ్ చౌదరి పాల్గొననన్నారు. రాత్రి 7 గంటలకు జీవన స్పర్శ నవల ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది. రాత్రి 8 గంటలకు సాహితీ మిత్రులు ఆధ్వర్యంలో కొసరాజు పాపటలు పుస్తకావిష్కరణ కార్యక్రమం జరుగుతుంది.

ఫారిన్ సిటీ ఎగ్జిబిషన్ ప్రారంభం



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగర వాసులకు ఆహ్లాదాన్ని అందించేందుకు అనిత ట్రేడ్ ఫెయిర్ ఏర్పాటుచేసిన ఫారిన్ సిటీ ఎగ్జిబిషన్ ను సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు లాంఛనంగా ప్రారంభించారు. ఫారిన్ కు సంబంధించిన అందాలను విజయవాడ నగర సందర్శకుల కోసం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. చుట్టుగుంట శాతవాహన కళాశాల ప్రాంగణంలో ఫారిన్ సిటీ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు విచ్చేసి ఎగ్జిబిషన్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆటలు, ఆహ్లాదానికి అందరూ దూరం అవుతున్న వేళ నగరంలో కొత్త ప్రపంచం ఆవిష్కృతమైందన్నారు. ఫారిన్ అందాలను నగరవాసులకు తెలియజేసేందుకు ఏర్పాటుచేసిన ఈ ఎగ్జిబిషన్ చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిని అలరిస్తుందని చెప్పారు. తదనంతరం నిర్వాహకులు అనీఫ్ మాట్లాడుతూ.... అనిత ట్రేడ్ ఫెయిర్ ఆధ్వర్యంలో నగరంలో ప్రథమంగా ఫారిన్ సిటీ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామన్నారు.. ఈ ఎగ్జిబిషన్ లో ఈఫిల్ టవర్, లండన్ బ్రిడ్జ్, సింగపూర్ ట్విన్ టవర్స్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటాయని తెలిపారు.అంతే కాకుండా ఎగ్జిబిషన్ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో మారుతి వెల్ ఆఫ్ డెత్ ఏర్పాటు చేశామన్నారు. మారుతి వెల్ ఆఫ్ డెత్ చూపారులను కళ్ళు తిప్పునికోకుండా ఉంటుందన్నారు. అంతేకాకుండా జెయింట్ వీల్, కొలంబస్, టోరాటోరా, బ్రేక్ డ్యాన్స్, చిన్న పిల్లల ఆటవస్తువులు ఈ ఎక్స్‌పోలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ ఇటు చిన్నారులు, అటు పెద్దవారికి ఆహ్లాదంతో పాటూ ఆనందాన్ని పంచుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. నగర వాసులు తప్పక ఫారిన్ సిటీ ఎగ్జిబిషన్ సందర్శించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శాతవాహన కళాశాల చైర్మన్ నిడుమోలు రమా సత్యనారాయణ,స్థానిక కార్పొరేటర్ కుక్కల అనిత , నిర్వహకులు అడపా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు



ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏవి రవీంద్రబాబు, వి.గోపాలకృష్ణ, బి. కృష్ణ మోహన్ దంపతులు సోమవారం విచ్చేవారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి కెఎస్ రామరావు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఇంద్రకీలాద్రి శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో సోమవారం కనకదుర్గమ్మను దేవాదాయ శాఖ మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన వెలంపల్లికి ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండింతులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు కట్ట సత్తయ్య , ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు పాల్గొన్నారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనానికి రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్-ఎస్.రావత్, ఆర్థిక శాఖ కార్యదర్శి కె.వి.వి.సత్యనారాయణ సోమవారం విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ కార్యనిర్వాహణాధికారి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. యాత్రికులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ నేపథ్యంలో ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. యాత్రికులకు దర్శన ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఇఒ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు పర్యవేక్షించారు.

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి అజిత్ సింగ్ నగర్ : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం అజిత్ సింగ్ నగర్ షాదీ ఖానాలో సిపిఎం సెంట్రల్ సిటీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి సిహెచ్.బాబురావు పాల్గొని కార్యకర్తలకు అభిమానులకు సానుభూతిపరులకు విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీని గద్ది దించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వానికి జనసేన కేంద్రంలో మద్దతుఇస్తుందని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి మద్దతు 2ప్రకటించడం దారుణమన్నారు. జనవరి మూడో తారీఖున అంగన్వాడి కార్యకర్తలతో ప్రజాసంఘాలతో కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తామని అదేవిధంగా మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలుపుతూ వారు చేస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ సిపిఎం రాష్ట్ర కమిటీ మహిళా సభ్యులు శ్రీదేవి సెంట్రల్ సిటీ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు బి రమణ రావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే దుర్గారావు జిల్లా కమిటీ సభ్యులు సిపిఎం సిహెచ్ శ్రీనివాస్ బి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాబూరావు

హ్యాపీ బర్త్‌డే



పేరు : యడవల్లి మోషశ్రీ
పుట్టిన తేదీ : 2 జనవరి 2013
తల్లిదండ్రులు : యడవల్లి రమేష్, జయలక్ష్మి
ఊరు : విజయవాడ